18 AUG 2020 ANDHRA JYOTHI



యానాంలో ఫైబర్‌బోటులో ప్రజలను తరలిస్తున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది

## పెరిగిన వరద ఉధృతి

యానాం, ఆగస్టు 17: వరద ఉధృతితో యానాంలో పలు పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి. రాజీవ్‌గాంధీ పార్క్, భరతమాత విగ్రహం, జీసెస్ స్టాట్యూ పరిసర ప్రాంతాల చుట్టూ వరద నీరు చేరింది. బీచ్‌లోని పలు విగ్రహాలు, స్వచ్ఛ టాయిలెట్లు, ఐలాండ్ భూములు, తీర ప్రాంతాల్లో ఉన్న పలు కట్టడాలు, ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. రాజీవ్‌గాంధీ బీచ్ నుంచి ఫెర్రీ రోడ్డు మధ్యలో వరద నీరు చేరడంతో ప్రజల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. పుదుచ్చేరిలో ఉన్న మంత్రి మల్లాడి కృష్ణారావు యానాం అధికారులతో ఎప్పటికప్పుడు వరద పరిస్థితిపై సమీక్షించారు. సోమవారం ముంపు ప్రాంతాల్లో పరిపాలనాధికారి శివరాజ్‌మీనా పర్యటించారు.

18 AUG 2020 ENADU



యానాంలోని ఫెర్రీరోడ్డులో అగ్నిమాపకశాఖ ఫైబరు బోటులో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న సిబ్బంది

**యానాం:** గోదావరి వరద ఉధృతికి యానాంలోని పలు పల్లపు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ఫ్రాన్సుతిప్పలోని దాదాపు 500 ఇళ్ల చుట్టూ వరద నీరు చేరడంతో సురక్షిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లాలని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా సూచించారు. రాజీవ్ బీచ్ తదితర ప్రాంతాల్లో సోమవారం ఆయన పర్యటించారు. పట్టణంలోని మూడు హైస్కూళ్లలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరిపాలనాధికారి కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేశారు.

**యానాం:** యానాంలో ముగ్గురికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు మంత్రి మల్లాడి కృష్ణారావు సోమవారం తెలిపారు.

**యానాం:** గోదావరి వరదల వల్ల యానాంలో ఎలాంటి నష్టం వాటిల్లినా లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీయే బాధ్యత వహించాలని ఆరోగ్య శాఖామంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు.

SAKSHI 18 AUG 2020

## యానాం వద్ద గౌతమీ గోదావరి ఉధృతి



యానాం రాజీవ్ రివర్ బీచ్‌లో చేరిన వరద నీరు

యానాం: గౌతమీ గోదావరి వరద ఉధృతి సోమవారం మరింత పెరగడంతో యానాం రాజీవ్ రివర్ బీచ్‌తో పాటు ఫెర్రీ రహదారి సైతం ముంపునకు గురయ్యాయి. పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఓల్డ్ రాజీవ్ నగర్, బాలయోగి కాలనీల్లో వరద నీరు ప్రవేశించడంతో పీడబ్ల్యూడీ ఆధ్వర్యాన ఇంజిన్ల సాయంతో నీటిని తోడుతున్నారు. బీచ్‌రోడ్డు, కోన వెంకటరత్నం నగర్, ఫెర్రీ రోడ్డు, ఏటిగట్టు లంక భూములు, గురుకృష్ణాపురం, టైడల్ లాక్ శ్మశానవాటిక, ఫరంపేటలోని లంక భూములు, ఆడపడుచుల కాలనీ, రాజీవ్ పార్క్, భరతమాత విగ్రహం, శివం బాత్, పుష్కర ఘాట్ సైతం ముంపునకు గురయ్యాయి. రాజీవ్ రివర్ బీచ్‌కు ఎదురుగా నివాసం ఉంటున్న వారు పట్టణంలోకి రావడానికి అగ్నిమాపక దళం ఫైబర్ బోటు ఏర్పాటు చేసింది. ఆర్ఏఓ శివరాజ్‌మీనా, ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ, సీఐ గూటం శివగణేష్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

18 AUG 2020 PRAJA SAKTHI

# గోదావరి



యానాంలోకి వరద నీరు చేరడంతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న అధికారులు

యానాంలోకి వరద నీరు చేయడంతో ప్రజలను ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు బోటుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.



యానాంలో ముంపు బాధితులను బోట్లపై తరలిస్తున్న ఫైర్ సిబ్బంది

యానాంలో బీచ్ రోడ్డు పూర్తిగా నీటమునిగిది. కోన వెంకట రత్నగర్‌లో వందకు పైగా ఇళ్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అగ్నిమాపక ఇన్‌ఛార్జి నరహరిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది బోట్లపై బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. 2325105 నెంబర్‌తో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశా